## క్లుప్తంగా

### గోలిలో పీహెచ్‌సీకి స్థల పరిశీలన



**గోలి(రెంటచింతల):** మండలంలోని గోలి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న సచివాలయం సమీపంలో నున్న సర్వే నెంబర్ 261–8–1సీ2లో 1.50 ఎకరాల భూమిని అద నపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి శుక్రవారం పరిశీలించారు. వైద్య సేవలు అందుబాటులో లేని మారుమూల గ్రామాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పీహెచ్‌సీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గోలి గ్రామంలో పీహెచ్‌సీ నిర్మాణం చేపడితే జెట్టిపా లెం, పశర్లపాడు, మల్లవరం, సత్రశాలలో నున్న వేలాది మంది ప్రజలకు ఎంతో ఉపయో గకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎస్.కోటేశ్వరరావు, ఎంపీ హెచ్‌ఈఓ ఏడీ శర్మ, ఆంజనేయులు, మలేరియా సూపర్‌వైజర్ చెన్నంశెట్టి అంకమ్మ రావు, హెల్త్ అసిస్టెంట్ షేక్ ఖాసింసా, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు తదితరులున్నారు.

### అయ్యప్ప నామస్మరణతో పులకించిన రెంటాల



**రెంటాల(రెంటచింతల):** మండలంలోని రెం టాల గ్రామం గురువారం రాత్రి హరిహర పుత్రుడు అయ్యప్ప నామస్మరణతో పులకించి పోయింది. గ్రామంలో అయ్యప్పస్వామి మాల ధరించిన భక్తుడు పేరం లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురుస్వామి అనీల్‌శర్మ నేతృ త్వంలో ఏర్పాటు చేసిన ఈ పడిపూజ మహో త్సవంలో అయ్యప్పస్వామికి 21 రకాల అభిషే కాలతో పాటు వివిధ రకాల పూజాకార్యక్ర మాలు చేపట్టారు. అయ్యప్పస్వాములతోపాటు వివిధ మాలలు ధరించిన వందలాది మంది శరణం శరణం అయ్యప్ప... స్వామి శరణం అయ్యప్ప అంటూ చేసిన అయ్యప్ప నామస్మ రణతో ఆ ప్రాంతమంతా పులకించి పోయింది. అరటిబోదెలతో ఏర్పాటు చేసిన అయ్యప్ప మం డపం, 18 మెట్లు విశేషంగా ఆకర్షించాయి. మాలధారులకు బిక్షను ఏర్పాటు చేశారు.

### అంగన్‌వాడీ కేంద్రాలకు కుర్చీలు అందజేత



**దాచేపల్లి:** నగర పంచాయతీ పరిధిలోని ఇరికేప ల్లి, దుర్గాభవానీ కాలనీలోని అంగన్‌వాడీ కేం ద్రాలకు దాతలు శుక్రవారం కుర్చీలు బహూక రించారు. ఇరికేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన నాగెండ్ల యోహాను భార్య ఏసమ్మ జ్ఞాపకార్థం రూ.10 వేలు విలువ చేసే కుర్చీలను కుటుంబ సభ్యులు అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేసే కార్యకర్తలు, చిన్నారులు కూర్చునేం దుకు వీలుగా ఈ కుర్చీలను అందించామని దాతలు తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నాగెండ్ల రత్నం, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వై జర్ వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు నాగెండ్ల ఏసయ్య, పాస్టర్ తగరం ప్రేమయ్య, స్థాని కులు మాతంగి రాంబాబు, నాగెండ్ల కృపాదా నం, ది మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్య క్షురాలు నాగెండ్ల సుమతి, అంగన్‌వాడీ కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఈ-కేవైసీతో నకిలీ మస్టర్ల నియంత్రణ

ఏపీడీ బూసిరెడ్డి

**శావల్యాపురం:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీల మస్టర్ పారద ర్శకంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఏపీడీ ఈపూరి బూసిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి కార్యాలయాన్ని సంది ర్శించారు. ఈ సందర్భంగా ఏపీడీ బూసిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల్లో ఎలాం టి అవకతవకలు జరగకుండా ఉండటానికి ఉపాధి కూలీలకు సంబంధించి మొబైల్ యాప్‌లో ఒక్కో కూలీ ఫొటోతో పాటు ఈ-కే వైసీ నమోదు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో నకిలీ మస్టర్ల నియంత్రణకు దోహదపడుతుం దన్నారు. ఉపాధి పనుల్లో అవినీతి అక్రమాలకు తావు లేకుండా పని ప్రదేశంలోనే ఆన్‌లైన్ విధా నంలో మొబైల్‌తో ఫొటోలు తీస్తారన్నారు. ఇందులో భాగంగా బొల్లాపల్లి మండలం 34,983 మంది ఉపాధి కూలీలు ఉండగా ఇప్పటి వరకు 4,323 మందికి ఈ-కేవైసీ నమోదు చేసి నట్లు తెలిపారు. ఈపూరు మండలం–20,623 మందికి గాను 7,556, నూజెండ్ల మండలం –28,320 మందికి 7,640, శావల్యాపురం మండ లం–10,5759 మందికి 4,604, వినుకొండ మం డలం–28,147 మందికి 8,347 మంది కూలీలకు నమోదు చేశారన్నారు. పల్లె పండుగ కార్యక్రమం లో భాగంగా శావల్యాపురం మండలంలో రూ.90 లక్షలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. నూతనంగా గోకులం షెడ్లు మంజూరు అయ్యాయని లబ్ధిదారులను గుర్తించి త్వరితగ తిన పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామ న్నారు. ఆయనతో పాటు ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య ఉన్నారు.

# కోటి సంతకాల ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ



కోటి సంతకాల ఉద్యమ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

**పిడుగురాళ్ల:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపాలని వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కన్వీనర్లు మాదాల కిరణ్‌కుమార్, చింతా సుబ్బారెడ్డిలు అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం కోటి సంతకాల ఉద్యమం పోస్టర్‌ను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపాలని కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించ టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ లందరు పాల్గొని ఈ ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధి చెప్పాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిర్ణయాన్ని బలపరుస్తూ ఈ ఉద్య మంలో ప్రజలందరు పాల్గొని, ప్రజల ఆస్తిని ప్రజ లకే ఉండే విధంగా చూడాలన్నారు. పేదవాడు డబ్బులు లేకపోయినా ఈ దేవాలయాల్లో సేవలను పొందే విధంగా చూడాలన్నారు. సమాజంలోని మేధావులు, ప్రజాస్వామ్య వాదులు, ప్రజా సం ఘాలు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావా లన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు షేక్ సుభాని, కోటా కృష్ణ, కుక్కమూడి అన్నారావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు(బుజ్జి), నియోజకవర్గ మైనా ర్టీ సెల్ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జైలా బ్దిన్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కొమెర వెం కటేశ్వర్లు, స్టేట్ జాయింట్ సెక్రటరీ శెట్టుపల్లి పూర్ణ, గురజాల యూత్ కన్వీనర్ బొలినేడి సాంబయ్య, పట్టణ యూత్ కన్వీనర్ మందా సుధీర్, జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ కాలే మాణిక్యరావు, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ షేక్ జబ్బీర్, టౌన్ మైనార్టీ అధ్యక్షుడు దరియావలి, రైతు విభాగం అధ్యక్షుడు వెంకటరెడ్డి, స్టేట్ వాణిజ్య విభాగం వైస్ ప్రెసిడెంట్ జూలకంటి శ్రీనివాసరావు, మాచవరం జెడ్పీటీసీ శివాయాదవ్, మాజీ ఎంపీపీ అల్లు పిచ్చిరెడ్డి, కౌన్సిలర్లు కత్తెరపు వాసుదేవరెడ్డి, నేలపూటి బాలస్వామి, ఇంగ్లీష్ మీడియం పరిరక్షణ వేదిక ఆంధ్రప్రదేశ్ సమన్వ యకర్త దాదినబోయిన ఏడుకొండలు యాదవ్, పట్టణ బూత్ కన్వీనర్ ఇల్లూరి వెంకయ్య, వైఎస్సా ర్‌సీపీ నాయకులు బచ్చే మేస్త్రీ, చల్లా ఆవులయ్య, గుర్రం జాషువా, మందా ప్రేమ్‌రాజ్, మందా దాని యేలు, చిట్టిపోయిన నరసింహారావు, జక్కుల అప్పారావు, బత్తుల ఆంజనేయులు, నామాల కోటిరెడ్డి, కానాల శ్రీనివాసరెడ్డి, పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షుడు యాసిన్, వైఎస్సార్‌సీపీ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయవద్దు: ఏవో




మాట్లాడుతున్న ఏవో నరసింహారావు, వేదికపై తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్

**కారెంపూడి:** బ్లాక్ బర్లీ పొగాకు సాగును ప్రభుత్వం నిషేధిస్తూ జీవో జారీ చేసిందని రైతులె వరూ సాగు చేయవద్దని మండల వ్యవసాయ అధికారి పి.నరసింహారావు రైతులకు విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో రైతులు, వివిధ శాఖల అధికారులు, క్షేత్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక సమావేశాన్ని తహసీల్దార్ వెం కటేశ్వర్లు నాయక్ అధ్యక్షతన శుక్రవారం ఆయన నిర్వహించారు. బ్లాక్ బర్లీ పొగాకు నారు నర్సరీ లలో పెంచడం అలాగే సాగు చేయడం అరికట్టడం కోసం మండల, డివిజన్, అలాగే జిల్లా స్థాయిలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాట య్యాయని ఏవో వివరించారు. సాగు చేసినా కొనే వారు ఉండరని సాగుకు ఎవరూ సాహసం చేయ వద్దని కోరారు. అలాగే ఒక వేళ వైట్ బర్లీ పొగా కును సాగు చేయాలనుకుంటే సంబంధిత కంపె నీల నుంచి ఒప్పంద పత్రాలు ముందుగానే తీసు కోవాలన్నారు. ఆరుగాలం కష్టపడి సాగు చేసి బాధలు పడడం కన్నా నిషేధిత బ్లాక్ బర్లీ సాగు చేయకపోవడం మంచిదని ఏవో వివరించారు.

# ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలు పూర్తి చేయాలి

**విజయపురిసౌత్:** ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలు పూర్తి చేయాలని ఎమ్మార్ పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, పల్నాడు జిల్లా ఇన్ చార్జి దుడ్డు రామకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం విజయపురిసౌత్‌లో మాచర్ల నియోజకవర్గంలోని 5 మండలాల ఇన్‌చార్జీల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహా జన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆయా గ్రామాలలో జెండా దిమ్మెల ఆవిష్కరణలు కూడా చేయాలన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ జరి గిన తరువాత మొదటిసారిగా ఈ నెల 21వ తేదీన పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో మందకృ ష్ణ మాదిగ పర్యటన జరుగుతుందన్నారు. ఈ మేరకు మాచర్ల నియోజకవర్గంలోని ప్రతి మాదిగ పల్లె నుంచి ప్రతి ఒక్కరూ తరలివచ్చి ఆయనకు ఘన స్వాగతం పలికి కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రామకృష్ణ మాదిగను ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు కం దుకూరి రమేష్ మాదిగ, ఎంఎస్‌పీ ఉపాధ్యక్షుడు గడ్డిపర్తి శ్రీనివాసరావు మాదిగ, ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు ఊరే మార్కు మాదిగ, నాగార్జునసాగర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఊరే మధు మాదిగ, ఎంఎ స్‌పీ సీనియర్ నాయకులు తాళూరి యాకోబు మాదిగ, వెల్దుర్తి మండల అధ్యక్షుడు ఆదిరాల జకరయ్య మాదిగ, కారంపూడి మండల ఎమ్మార్పీ ఎస్ ఉపాధ్యక్షుడు అల్లి కరుణాకర్ మాదిగ, అధికార ప్రతినిధి కోట దాసు మాదిగ, రెంటచింతల మం డలం యువసేన అధ్యక్షుడు దేగల జకరయ్య మాదిగ, రెంటచింతల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్లలో 144 సెక్షన్ అమలు చేసిన పోలీసులు



బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

**మాచర్ల:** మాచర్ల నియోజకవర్గంలో గుండ్లపా డుకు చెందిన ఇద్దరు వ్యక్తుల హత్య నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, యువజన రాష్ట్ర నాయకులు పిన్నెల్లి వెంక ట్రామిరెడ్డిలను అక్రమంగా ఇరికించారు. ఈ కేసులో వారు సుప్రీంకోర్టులో మధ్యంతర ఉత్త ర్వులు పొంది బెయిల్ మీద ఉంటున్నారు. పోలీ సులకు సహకరించాలని కోర్టు ఆదేశాల మేరకు వారు రెండవ సారి విచారణకు వస్తుండగా ఒక్కసారిగా మాచర్ల పట్టణంలో పోలీసు 30 యాక్టు, 144 సెక్షన్లు అమలు చేశారు. తెల్లవారు జామున 6 గంటల నుంచే పీఆర్కే, పీవీఆర్‌ల ఇళ్ల వైపు ఎవరినీ రానివ్వకుండా ప్రతి ఒక్కరినీ వెనక్కు పంపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురజాల డీఎస్పీ జగదీష్ ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కర్ఫ్యూ వాతావరణం కొనసాగింది. బస్టాండ్ సెం టర్, రూరల్ సర్కిల్ సెంటర్ ప్రాంతాలలో అసలు ఏ వ్యక్తి ఉండకుండా పంపించారు. కేవలం ఆర్టీసీ బస్సులను, ఆటోలను పంపించి ప్రతి ఒక్కరినీ చెక్ చేసి, అత్యవసరమైన పని అయితేనే పం పారు. ఎక్కడా ప్రజలు గుమిగూడకుండా అర్బన్ సీఐ పి.ప్రభాకరరావుతో పాటు మరో సీఐ, ఆరు గురు ఎస్‌ఐలు, 70 మంది కానిస్టేబుళ్లతో కర్ఫ్యూ వాతావరణాన్ని అమలు చేశారు. కర్ఫ్యూ వాతావ రణంలోనే పీఆర్కే, పీవీఆర్‌లను పోలీసు అధికా రులు విచారించారు.

# వికలాంగుల పాఠశాలలో వైద్య శిబిరం



వైద్య విబిరంలో పరీక్షిస్తున్న వైద్యులు, పక్కన బార్ అసోసియేషన్ సభ్యులు

**పిడుగురాళ్ల:** స్థానిక సూర్య కిరణ్ మానసిక వికలాం గుల పాఠశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినో త్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ టి.ప్రవళిక అధ్యక్షతన వైద్య శిబి రం, న్యాయ సలహా అవగాహన సదస్సును శుక్ర వారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమారస్వామి విద్యార్థుల హక్కులకు సంబంధిం చిన సలహాలు, సూచనలను అందజేశారు. ఈ కార్య క్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.కుమా రస్వామి, ప్యానల్ న్యాయవాదులు జి.రమేష్, ప్రశాంత్‌కుమార్ నాయక్, న్యాయవాదులు ఎస్‌వీ కోటేశ్వరరావు, అయాజ్ అహ్మద్, ఎం.శ్రీనివాస రావు, కోర్టు పోలీస్ గోపి కృష్ణ, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సూపర్‌వైజర్ ఎం.పద్మ, ఏఎన్‌ఎం కేవీడీ జయలక్ష్మి, ఆశావర్కర్లు, పారా లీగల్ వలంటీర్లు పి.నవ్య, వి.నాగార్జున, సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ డి.వెంకట రవీం ద్ర ప్రసాద్, ఫిజియోథెరపిస్ట్ షేక్ అబ్దుల్ సమీర్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దాసునాయన మఠంలో భగవద్గీత ప్రవచనాలు



మాట్లాడుతున్న సజ్జాపురం పీఠాధిపతి జ్ఞానప్రకాశనందస్వామి

**నాదెండ్ల:** గణపవరం గ్రామంలో కొలువైయున్న ఆంజనేయ ఉపాసకులు అచల దాసునాయన సద్గురు మఠంలో శుక్రవారం వివిధ మఠాధిప తుల ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. పీఠాధిపతి కటారు దాసునాయన అధ్యక్షత వహిం చగా, సజ్జాపురం పీఠాధిపతి జ్ఞానప్రకాశనంద స్వామి మాట్లాడుతూ గత కొన్నేళ్ళుగా దాసునా యన మఠంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పీఠాధిపతుల ఆధ్యాత్మిక ప్రసంగాలు, భగవద్గీత అంతరార్థం, వేదాంత పరిచయం ప్రబోధించటం గొప్ప శుభసూచికమన్నారు. అనంతరం బట్టువా రిపల్లె బ్రహ్మంగారి పీఠాధిపతి సత్యనారాయణ ధర్మపత్ని మంగమ్మ, దాసరి పీరమాంబ, కళానం దస్వామి తదితరులు ప్రసంగించారు. దాసు నాయన మఠం కమిటీ సభ్యులు హాజరైన పీఠాధి పతులను శాలువాలతో సత్కరించారు. అన్న దానం నిర్వహించారు. కార్యక్రమాలను నూతల పాటి హనుమాయమ్మ, కటారు శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పిడుగురాళ్ల:** పట్టణంలో శనివారం విద్యుత్ సరఫ రాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ ఎం.సైదారావు తెలిపారు. రెండవ శనివారం కారణంగా కొండమోడు, జానపాడు, మహావీర్ నగర్, యరపతినేని నగర్ సబ్‌స్టేషన్ల పరిధిలో అన్ని 33, 11 కేవీ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల దృ ష్ట్యా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు పట్టణంలోని అన్ని ఏరియాలలో సరఫరా నిలిపివేయటం జరుగుతుందని, వినియోగ దారులు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

**కారెంపూడి:** మండలంలోని మిరియాల, నరమాల పాడు విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా ఉండదని కారెంపూడి సబ్ స్టేషన్ ఇన్‌చార్జి ఏఈఈ బి.వి.ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌డీఎస్‌ఎస్ వర్క్స్ మరమ్మ తుల నిమిత్తం విద్యుత్ సరఫరాను నిలిపి వేయ నున్నట్లు పేర్కొన్నారు. సింగిల్ ఫేజ్ విద్యుత్ సరఫ రాతో పాటు త్రీ ఫేజ్ కరెంటు కూడా శనివారం ఉదయం 8 గంటల వరకు ఉంటుందని ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు పూర్తి స్థాయి విద్యుత్ సర ఫరా పునరుద్ధరణ జరుగుతుందని వివరించారు.

**మాచర్ల:** మాచర్ల సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంత రాయం ఏర్పడుతుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇం జనీర్ ఎ.రామయ్య శుక్రవారం తెలిపారు. మాచర్ల టౌన్, సిద్దగుంతల, రింగ్ రోడ్డు, రైట్ కెనాల్ 33/11 కేవీ సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 8 నుం చి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు వెల్లడించారు. 33 కేవీ లైన్ల మర మ్మతులు, మెయింటెనెన్స్, ట్రీ కటింగ్ కోసం 33 కేవీ అనుపు, కొప్పునూరు ఫీడర్స్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంద న్నారు. 132/33 కేవీ గుండ్లపాడు సబ్ స్టేషన్ నుం చి 33 కేవీ వెల్దుర్తి ఫీడర్ పరిధిలో ఉదయం 8 నుం చి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని, వినియోగదా రులు గమనించి సహకరించాలని కోరారు.

### నిర్మాణాలను గుర్తించి పన్నులు వేయండి

పురపాలక రీజనల్ డైరెక్టర్ హరికృష్ణ

**నరసరావుపేట:** పట్టణంలో డోర్ టు డోర్ సర్వే చేసి పన్నులు లేని భవనాలకు పన్నులు విధించాలని పుర పాలక శాఖ రీజనల్ డైరెక్టర్ ఎస్.హరికృష్ణ అధికా రులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ అతిథి గృహంలో ఆస్తి పన్ను విధింపులో అన్ అసైన్డ్, అండర్ అసైన్డ్ నిర్మాణాలను గుర్తించేందుకు చేస్తున్న సర్వేపై వార్డు సచివాలయ పరిపాలన కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష చేశారు. వాటర్ చార్జెస్ బకాయిలు స్పెషల్ డ్రైవ్ ద్వారా 100 శాతం వసూలు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు, రెవెన్యూ అధికారి కె.శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎస్. బెయిలిబాబు, సయ్యద్ జహంగీర్ పాల్గొన్నారు.

### బాణసంచా తయారీని అనుమతించం

ఇన్‌చార్జి డీఎస్పీ హనుమంతరావు

**నరసరావుపేట టౌన్:** దీపావళి టపాసుల తయా రీని అనుమతించేది లేదని నరసరావుపేట ఇన్‌చా ర్జి డీఎస్పీ హనుమంతరావు అన్నారు. శుక్రవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ నిర్ణయించిన ప్రదే శాల్లో మాత్రమే దీపావళి బాణసంచా అమ్మకాలు జరపాలన్నారు. ఆర్డీవో ఆధ్వర్యంలో పండుగకు రెండు రోజుల ముందు ప్రదేశాన్ని నిర్ణయిస్తా మన్నారు. వ్యాపారులకు ఇచ్చిన ప్రదేశంలోనే అనుమతి మేరకు దీపావళి టపాసులు విక్రయించా లన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముం దస్తు చర్యల్లో భాగంగా షాపుల వద్ద నీళ్లు, ఇసుక లాంటివి నిర్వాహకులే సమకూర్చుకోవాలన్నారు.

# సామూహిక వినాయక వ్రతం



**నరసరావుపేట ఈస్ట్:** పాల పాడురోడ్డులోని చిన్నసిం గరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక వినాయక వ్రతం నిర్వహిం చారు. ఆలయంలోని వినా యకుడికి గరిక, కుడుము లతో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. సంకటహర చతుర్థిని పురస్కరించుకొని స్వామి వారికి 21 రకాల ప్రసాదాలతో నైవేద్యం సమ ర్పించి భక్తులకు తీర్థప్రసా దాలు అందించారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి



గాంధీ, అంబేద్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీవో, అధికారులు

**దాచేపల్లి:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎం పీడీవో వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం పై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యద ర్శులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ప్రజ లంతా ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా పరిస రాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వ్యక్తిగత పరిశుభ్రత కూడా ఎంతో ముఖ్యమని ఎంపీడీవో వెం కటేశ్వరరావు చెప్పారు. గ్రామ పంచాయతీలలో మెరుగైన పారిశుద్ధ్య పనులు చేయించాలని, చెత్త చెదారం ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసు కోవాలని, మురుగు కాలువలను బాగు చేసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు శుద్ధి చేసిన నీటిని మాత్రమే అందించాలని ఎంపీడీవో చెప్పారు. తొలుత గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వీరయ్య, సర్పంచ్‌లు కూసం నాగిరెడ్డి, కర్పూరపు వెంకట కోటయ్య, నెమలికంటి వెంకటాచారి, నర్శిరెడ్డి, కొం డ నాయక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ఓవరాల్ చాంపియన్‌గా దుర్గ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు



ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన దుర్గ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు



క్రీడల్లో సత్తాచాటిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రంగారెడ్డి

**దాచేపల్లి:** స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన మండల స్థాయి ఆటల పోటీలు శుక్ర వారం ముగిసాయి. మండల స్కూల్ గేమ్స్ ఫెడరే షన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో దుర్గ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌గా నిలిచారు. ఖోఖో, వాలీబాల్, రన్నింగ్, జావలిన్‌త్రో, డిస్కస్‌త్రో, షాట్‌పుట్, రేస్ వాక్, హై జంప్, లాంగ్ జంప్ తదితర పోటీల్లో మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. త్వరలో జరిగే డివిజన్ స్థాయి పోటీల్లో వీరు ఆడనున్నారు. అదే విధంగా స్థానిక స్కాలర్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు కమల, సలీమా, శ్రీజ తది తరులు జావలిన్‌త్రో, షార్ట్‌పుట్‌లో ప్రతిభ చూపిం చి డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ మైల రంగారెడ్డి తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు కూడా మం డల స్థాయి ఆటల పోటీల్లో ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ రవికుమార్ తెలిపారు. వీరిని ఎంఈవో పినాకపాణి, సాగర్ సిమెంట్స్ ప్లాంట్ హెడ్ సుబ్బారావు, మణిప్రసాద్, శంకర్ నారాయణరెడ్డి, రామకృష్ణ, పీఈటీలు ప్రతాప్‌రెడ్డి, రమేష్‌నాయక్, బాజీబాబు తదితరులు అభినందించారు.

# వ్యాపారులు ‘ఉద్యం’ కార్డులు తీసుకోవాలి



ఉద్యం కార్డులకు వివరాలు నమోదు చేస్తున్న అధికారులు

**పిడుగురాళ్ల:** ప్రతి వ్యాపారి ఉద్యం కార్డులను తప్పని సరిగా తీసుకోవాలని, దీని ద్వారా వారికి భవిష్య త్‌లో ఎన్నో ఉపయోగాలు ఉంటాయని పల్నాడు జిల్లా పరిశ్రమల శాఖ ప్రోత్సాహక అధికారి ఎం .ఎస్.ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం వ్యాపారులకు ఉద్యం కార్డుల నమోదు కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ... పల్నాడు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఎం.నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఈ ద్వారా ఈ ఉద్యం కార్డుల నమోదు కార్యక్రమం చేయడం జరు గుతుందన్నారు. చిరు వ్యాపారుల నుంచి పెద్ద పెద్ద వ్యాపారుల వరకు ఈ కార్డుకి అర్హులన్నారు. వ్యాపా రులందరు వారి వ్యాపార వివరాలను నమోదు చేసు కుంటే వారికి ఈ కార్డును అందజేయటం జరుగు తుందన్నారు. ఈ కార్డును వ్యాపారులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యానికి మేలు

ప్రాజెక్ట్ మేనేజర్ అమలకుమారి



గామాలపాడులో పూల తోటను పరిశీలిస్తున్న ప్రాజెక్ట్ మేనేజర్ అమలకుమారి

**దాచేపల్లి:** రసాయనాలు లేని ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యానికి ఎంతో మేలు, లాభసాటి అని ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమలకుమారి అన్నారు. మండలంలోని గామాలపాడుకి చెందిన గరికపాటి రవికుమార్ ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న పూలు, పండ్ల తోటలను శుక్రవారం ఆమె పరిశీలించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలిపెట్టి ప్రకృతి వ్యవసాయాన్ని జీవన విధానంగా స్వీకరిం చిన రవికుమార్‌ను ఆమె అభినందించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ప్రకృతి వ్యవసాయం ద్వారానే పొందవచ్చునని, ప్రతి రైతు రసాయనా లతో కూడిన వ్యవసాయాన్ని వదిలిపెట్టి ప్రకృతి వ్యవసాయం చేసేందుకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ సత్యపాల్, ఏడీఏ శ్రీకృష్ణదేవరా యలు, మండల వ్యసాయ అధికారి వెంకటేష్, భూసార పరీక్ష కేంద్రం ఏవో యాకుబ్, ఎస్‌ఎఫ్‌ఏ అప్పలరాజు, ట్రైనర్ బాజీబాబు, యూనిట్ ఇన్ చార్జి రమేష్, సిబ్బంది జ్యోతి, నరసింహనాయక్, కందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరిలో ప్రారంభమైన ఎలుకల దాడి



**కారెంపూడి:** వరిలో ఎలుకల దాడి ప్రారంభమైం ది. నాట్లు వేసి 50 రోజులు దాటిన పొలాల్లో వీటి జాడ కన్పిస్తోంది. రైతులు ఎలుకల బుట్టలు పెట్టించి పంటను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తు న్నారు. ఎకరంలో బుట్టలు పెడితే 20 దాకా ఎలు కలు బుట్టల్లో పడుతున్నాయి. ఎలుకకు రూ.25 రైతులు ఎలుకలు పట్టేవారికి చెల్లిస్తున్నారు. ఎక్కువ శాతం పైర్లు చిరు పొట్ట దశకు చేరుకుం టుండడంతో సహజంగా కర్ర తీపి దశలో ఎలు కలు దాడి చేసి పంటను నాశనం చేస్తాయి. గతం లో ఈ సమయంలో వ్యవసాయ శాఖ సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం చేపట్టింది. ఎలు కల నివారణ మందును రైతులకు పంపిణీ చేసి ఎలా వాడాలో ప్రతి గ్రామంలో డెమో ద్వారా రైతు లకు వివరించారు. ఆ కార్యక్రమం చేపట్టాల్సిన ఆవశ్యకత ప్రస్తుతం కన్పిస్తోంది.

# తగ్గిన జీఎస్టీకి అనుగుణంగా వ్యాపారులు సహకరించాలి

అసిస్టెంట్ కమిషనర్ నారాయణ శాస్త్రి

**పిడుగురాళ్ల:** తగ్గిన జీఎస్టీ రేట్లకు అనుగుణంగా వ్యాపారస్తులు సహకరించాలని అసిస్టెంట్ కమిష నర్ పి.నారాయణ శాస్త్రి అన్నారు. పట్టణ జాన పాడు రోడ్డులోని కల్యాణ మండపంలో జీఎస్టీపై వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... వ్యాపారస్తులు తగ్గిన జీఎస్టీని దృష్టిలో పెట్టు కొని వ్యాపారాలు నిర్వహించాలని, పాత జీఎస్టీ రేట్లకు అమ్మకాలు నిర్వహించవద్దని ఆయన వ్యాపారుస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ జాన్ స్టైవెన్‌సన్, డీపీటీ పి.శేషగిరిరావు, పీటర్‌బాబు, సిబ్బంది, వ్యాపా రులు తదితరులు పాల్గొన్నారు.

